నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

మంగళవారం 28 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 28, 2023 | JAGTIAL | పేజీలు : 3 PAGES



# రైతుబంధు ఇచ్చే కేసీఆరా.. రాబందు కాంగ్రెస్సా..?

**ఎవరు కావాలో మీరే ఆలోచించుకోండి**

- కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతు జీవితం ఆగమైతది
- కరెంట్ కాటకలుస్తది.. తెలంగాణ అంధకారమైతది
- అది కొత్త పార్టీ కాదు.. చెత్త పార్టీ
- 11 సార్లు అవకాశం ఇస్తే పనులు చేయనోళ్లు ఇప్పుడు చేస్తరా..?
- నమ్మితే మోసపోతరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- వెల్గటూర్‌లో ధర్మపురి అభ్యర్థి కొప్పులకు మద్దతుగా రోడ్‌షో

.. 12లో

'ప్రతి సీజన్‌కు రైతు బంధు ఇచ్చి పెట్టుబడికి ఏ బాధాలేకుంట, 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చి సాగులో ఎక్కడా ఇబ్బందులు రాకుండా కాపాడుకునే సీఎం కేసీఆర్ కావాలా..? రాబంధుల్లా అన్నీ తన్నుకుపోయి, కరెంట్ కోతలు పెట్టి వేధించే కాంగ్రెస్ కావాలా..? ఎవరు కావాలో మీరే ఆలోచించుకోవాలని' బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రైతులకు సూచించారు. సోమవారం వెల్గటూర్‌లో ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా రోడ్‌షో నిర్వహించి, మాట్లాడారు. కాంగ్రెస్ ఒక్క చాన్స్ అంటూ వస్తున్నదని, వాళ్లకు ఒక్కటి కాదు ఇప్పటివరకు 11సార్లు అవకాశం ఇచ్చామని, 55 ఏండ్లు పాలించి కనీసం ప్రజలకు తాగునీరు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ కొత్త పార్టీ కాదని, చెత్తపార్టీ అని, ఆ పార్టీకి ఓటేస్తే రైతుబంధు తీసేస్తారని, కరెంట్ కాటకలుస్తుందని చెప్పారు. ముండ్ల చెట్టును నాటి పండ్లు రావాలంటే రావని, ఈశ్వర్ లాంటి మంచి వ్యక్తికి ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు. రాష్ట్రానికి సీఎం కేసీఆర్ రక్ష అయితే, ధర్మపురి నియోజకవర్గానికి ఈశ్వర్ రక్ష అని ప్రశంసించారు.

**- వెల్గటూర్, నవంబర్27**



వెల్గటూర్: రోడ్‌షోకు హాజరైన ప్రజలు, మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

# అర్వింద్ డైరెక్షన్.. జీవన్‌రెడ్డి యాక్షన్



జగిత్యాల కలెక్టరేట్: మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

- అర్వింద్, జీవన్‌రెడ్డిలది బాండ్ బంధం
- జీవన్‌రెడ్డి మాటలు ప్రజలు నమ్ముతలేరనే విషయం తేలిపోయింది
- ఓట్లు, ఎమ్మెల్యే సీటు కోసం ఇంత దిగజారుడుతనమా..?
- కాంగ్రెస్ వస్తే తిరోగమనమే
- మళ్లీ గెలిస్తే తొలి ప్రాధాన్యతగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తా
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్

.. 2లో

## రైతు బంధును ఆపింది బీజేపీ, కాంగ్రెస్‌లు

- రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నరు
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

.. 12లో

# కాంగ్రెస్‌ను నమ్మితే భూములు ఖతమే

**భూములు భద్రంగ ఉండయి..**

ఒకప్పుడు ఏ ఊళ్లే చూసినా కొట్లాటలే. భూమి పంచాయితీలే. అది నా భూమి, నువ్వెట్ల రాయించుకున్నవని ఘర్షణలు ఉంటుండె. నాడు వానికి తెలువకుంట వీనికి.. వీనికి తెలువకుంట వాని పేరుమీద ఎక్కిచ్చేటోళ్లు. పట్వారీల రాజ్యమే నడిచింది. కానీ ధరణి వచ్చినప్పటి నుంచే మా భూములు సేఫ్‌గా ఉన్నాయి. దళారులు, పట్వారీల రాజ్యం పోయింది. ధరణిని తీసేసి మళ్లీ పాత విధానం తెస్తే భూములకు భద్రత ఉండది. మళ్లీ కొట్లాటలు అయితయి. కౌలు చట్టం తెస్తే యజమానులు, కౌలు రైతుల మధ్య కొట్లాటలు అయితయి. భూములు కౌలుకు ఇచ్చేందుకు యజమానులు ముందుకురారు. దీంతో భూములు బీడు పడిపోతయి. సాగు విస్తీర్ణం తగ్గిపోతది. భూముల ధరలు కూడా పడిపోతయి. ఇవన్నీ బాధలు మాకు అవసరమా..? వాడు వద్దు. వాని పాలన వద్దు. మాకు ఇప్పుడే మంచిగుంది.. కేసీఆర్ సారే కావాలి.

**- బొల్లారపు రాజేశ్, చల్‌గల్, (జగిత్యాల రూరల్)**



..మధ్యపేజీలో

- పథకాలు పోతయ్.. చీకటి రోజులు వస్తయ్
- ధరలు పడిపోతయ్.. కబ్జాలు పెరుగుతయ్
- సాగు విస్తీర్ణం తగ్గుతది.. రైతు బతుకు ఆగమైతది
- లంచావతారులు పుట్టుకొస్తరు
- పైరవీకారులు రాజ్యమేలుతరు
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాశనమైతది
- మళ్లీ వలసలు మొదలవుతయ్
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతాంగం
- హస్తం పార్టీకి బుద్ధి చెబుతామని హెచ్చరిక
- రైతుబిడ్డ కేసీఆర్‌కు అండగా ఉంటామని స్పష్టీకరణ

రైతులపై కాంగ్రెస్ కక్షగట్టిందా..? సంతోషంగా ఉన్న అన్నదాతలపై కుట్రలు చేస్తున్నదా..? అంటే కర్షకలోకం నుంచి అవుననే సమాధానం వస్తున్నది. ఓవైపు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంటే.. హస్తం పార్టీ మాత్రం వక్రబుద్ధి చూపుతున్నట్టు స్పష్టమవుతున్నది. ఆ పార్టీ నాయకులు తలోరీతిన అనుచిత వ్యాఖ్యలు చేయడం, 24 గంటల కరెంట్, ధరణి పోర్టల్, రైతుబంధును లక్ష్యంగా చేసుకుని విషం కక్కడం రైతులను తీవ్రంగా కలిచివేస్తున్నది. ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామనడం, టెన్ హెచ్‌పీ మోటర్లు వాడితే మూడు గంటల కరెంట్ సరిపోతుందనడం, ఎక్కడికెళ్లినా ఇదే మాట్లాడుతుండడం, తాజాగా రైతు బంధును ఆపించడంతో రైతులోకం భగ్గుమంటున్నది. తప్పిపోయి కాంగ్రెస్ వస్తే ఆ ప్రభావం ముందుగా రైతులపైనే పడుతుందని, భూములు ఖతమవుతాయని మండిపడుతున్నది. ధరణిని ఎత్తివేసినా.. పాత వ్యవస్థ వచ్చినా.. ఉచిత కరెంట్ పోయినా.. రైతుబంధు ఆగినా.. ఎక్కడికక్కడ ధరలు పడిపోతాయని, సాగు విస్తీర్ణం తగ్గి ఆగం కావల్సి వస్తుందని భయపడుతున్నది. మళ్లీ కథ మొదటికి వస్తుందని, గ్రామీణ వ్యవస్థ నాశనమై మళ్లీ వలసలు మొదలవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నది. అధికారంలోకి రాక ముందే ఇన్ని కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నది. ఎవుసాన్ని పండుగలా చేసి, తమకు అండగా నిలుస్తున్న రైతుబిడ్డ కేసీఆర్‌నే మరోసారి గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నది.

**- జగిత్యాల, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)**